

నేటి నుంచి సర్పంచుల నిరసన

ప్రజాశక్తి - అంబాజీపేట

తమ డిమాండ్లు నెరవేర్చాలని కోరుతూ అమలాపురంలోని గడియార స్తంభం సెంటర్ వద్ద మంగళవారం నిరసన దీక్ష చేపడుతున్నట్టు ఉమ్మడి తూర్పు గోదావరి జిల్లా సర్పంచ్‌ల సమాఖ్య అధ్యక్షురాలు నాగాబత్తుల శాంతాకుమారి సుబ్బారావు తెలిపారు. నిధులు, విధులు, అధికారులను స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులకు బదలాయించాలనే 16 డిమాండ్లతో చేపట్టే నిరసన దీక్షకు రాజకీయాలకతీతంగా అందరూ భాగస్వాములై విజయవంతం చెయ్యాలని పిలుపిచ్చారు. ప్రధాన కార్యదర్శి రంబాల రమేష్, రాష్ట్ర నాయకులు కాకర శ్రీనివాస్, బొబ్బా ప్రభాత్, సలాది బుచ్చిరాజు, చెల్లిబోయిన ఏలియా, జల్లి బాలరాజు, నందమూరి రాజా ఉన్నారు.

సర్కారు బాధితులే స్టార్ క్యాంపెయినర్లు

- ఓటుతోనే అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలి
- 'రా.. కదిలిరా' సభలో టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి

వైసిపి ప్రభుత్వం వల్ల నష్టపోయిన బాధితులందరూ తమకు స్టార్ క్యాంపెయినర్లే అని టిడిపి అధినేత నారా చంద్రబాబునాయుడు అన్నారు. తూర్పుగోదావరి జిల్లా రాజమహేంద్రవరం రూరల్ కాతేరులో సోమవారం 'రా.. కదిలిరా..' సభను మాజీ మంత్రి కెఎస్.జవహర్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సభలో చంద్రబాబు పాల్గొని మాట్లాడారు. ఓటు అనే వజ్రాయుధంతో అరాచక పాలన సాగిస్తున్న వైసిపి ప్రభుత్వానికి తగిన బుద్ధి చెప్పాలని పిలుపునిచ్చారు. తెలుగు తమ్ముళ్లతో రాజమహేంద్రవరం దద్దరిల్లిందన్నారు. త్వరలో రాష్ట్రానికి మంచి రోజులు వస్తాయన్నారు. టిడిపి-జనసేన గెలుపును ఎవరూ ఆపలేరన్నారు. కందుకూరి వీరేశలింగం పుట్టిన గడ్డ ఇది అని, అక్కడ నుంచే ఆయన సంఘసంస్కరణ ప్రారంభించారన్నారు. రానున్న ఎన్నికల్లో అరాచక ప్రభుత్వాన్ని అటకెక్కించాలన్నారు. ఇక్కడున్న రాజమహేంద్రవరం ఎంపీ రీల్స్ మాస్టర్ అన్నారు. పార్లమెంటులో మాట్లాడింది లేదని, సోషల్ మీడియాలో మాత్రం రీల్స్ పెడుతూనే ఉంటారని ఎద్దేవా చేశారు. అడిగి మరీ 'గుడ్ మార్నింగ్' చెప్పించుకుంటాడు, పూలు చల్లించుకుంటాడని విమర్శించారు. 'నీ రీల్స్ చూసి అలిసిపోయామని ఒక తన్ను తన్ని ఎంఎల్ఎగా పోటీ చేయమన్నారు' అని గుర్తు చేశారు. ఆవ భూముల కుంభకోణంలో ఎంపీ వాటా రూ.150 కోట్లు పైమాటేనని ఆరోపించారు. అనపర్తి ఎంఎల్ఎకి మరోపేరు గ్రావెల్ రెడ్డి అన్నారు. ఆయన సతీమణి సైతం అదే పనిలో ఉన్నారన్నారు. రూ.కోట్లు కొల్లగొట్టారని తెలిపారు. రాజానగరం ఎంఎల్ఎ జక్కంపూడి రాజా బ్లేడ్ బ్యాచ్‌కు లీడర్ అన్నారు. పేదల ఇళ్ల స్థలాలు కొట్టేయడమే కాకుండా, కొండలు కరిగించేస్తున్న మహానాయకుడు అన్నారు. ఆయన భోజనమే ఇసుక, గ్రావెల్ అని అన్నారు. కొవ్వూరుకు చెందిన మంత్రిని గోపాలపురానికి తరిమేశారన్నారు. మరో ఎంఎల్ఎ తలారి అవినీతికి కేరాఫ్ అన్నారు. అక్కడ చెత్త ఇక్కడికి ఇక్కడ చెత్త అక్కడికి వేస్తే గెలుస్తారా? అని ప్రశ్నించారు. చిన్నతనంలో తాను ఊళ్లే చూసే కనికట్టు ఆటలకు లేటెస్ట్ వెర్షనే ఈ జగన్మాయ అన్నారు. తమ ప్రభుత్వం వచ్చాక రాజమహేంద్రవరాన్ని టూరిజం హబ్‌గా తయారు చేస్తామన్నారు. ధాన్యం రైతులను, ఆక్వా రైతులను ఆదుకుంటామని తెలిపారు. రోడ్లు బాగు చేస్తామని, ఉచిత ఇసుక తెస్తామని, పంట కాలువలను ఆధునికీకరిస్తామని తెలిపారు. అన్న దాతల సంక్షేమం కోసం, మన బిడ్డల ఉద్యోగాల కోసం జీవనాడి పోలవరం కోసం, గంజాయి లేని సమాజం కోసం, బడుగుల ఆత్మగౌరవం కోసం, రాతియుగం పోవాలి- స్వర్ణయుగం రావాలి అన్నారు. టిడిపి-జనసేన ఐక్యత వర్ధిల్లాలి అని పిలుపు నిచ్చారు.

ఐదేళ్ల వైసిపి పాలనలో వ్యవసాయ రంగం పూర్తిగా కుదేలైందన్నారు. వ్యవసాయశాఖను మూసేశారని, ఇరిగేషన్ శాఖను నిర్వీర్యం చేశారని విమర్శించారు. నేడు ధాన్యం కొనే దిక్కు కూడా లేదన్నారు. త్వరలో రైతు రాజ్యం వస్తుందన్నారు. టిడిపి హయాంలో 72 శాతం పోలవరం ప్రాజెక్టును పూర్తిచేస్తే వైసిపి ప్రభుత్వం దాన్ని నాశనం చేసిందన్నారు. కరెంటు చార్జీలు 9 సార్లు పెంచి ప్రజలపైన రూ.56 వేల కోట్ల భారం వేశారన్నారు. తమ ప్రభుత్వం వస్తే కరెంటు ఛార్జీలు పెంచకుండా నాణ్యమైన కరెంటు ఇచ్చే బాధ్యతను తీసుకుంటామన్నారు. వైసిపి ప్రభుత్వంలో దళితులకు రక్షణ కరువైందన్నారు. ప్రతిరోజూ రాష్ట్రంలో ఏదొక మూల దళితులపై దాడులు జరుగుతూనే ఉన్నాయన్నారు. డ్రైవర్ ను చంపి డోర్ డెలివరీ చేసిన ఎంఎల్‌సిని పక్కన పెట్టుకుని ఈ ముఖ్యమంత్రి ఊరేగుతున్నాడని చంద్రబాబు ఆగ్రహం వ్యక్తం చేశారు. దళితుల పక్షపాతి అంటూ ప్రగల్భాలు పలుకుతూ దళితులకు మేలు చేకూర్చే 26 పథకాలను రద్దు చేసిన ఘనత జగన్ సర్కారుకే దక్కుతుందన్నారు. దీన్ని బట్టే దళితులంటే వైసిపి ప్రభుత్వానికి ఎంత ప్రాధన్యత ఉందో అవగతం అవుతుందన్నారు. సబ్ ప్లాన్ నిధులను సైతం దారి మళ్లించి దళిత కాలనీల అభివృద్ధిని అడ్డుకున్నారన్నారు. తొలుత ఎన్‌టిఆర్ విగ్రహానికి చంద్రబాబు పూలమాలలు వేసి నివాళులర్పించారు. జనసేన జిల్లా అధ్యక్షులు కందుల దుర్గేష్, రూరల్ ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్య చౌదరి, టిడిపి అర్బన్ నాయకులు ఆదిరెడ్డి వాసు తదితరులు మాట్లాడారు. కడియం మండలానికి చెందిన సర్పంచ్ అన్నందేవుల చంటి చంద్రబాబుకు వరి కంకులు, నాగలి అందించారు. ఈ సభలో మాజీ మంత్రి యనమల రామకృష్ణుడు, ఎంఎల్ఎ గోరంట్ల బుచ్చయ్యచౌదరి, నిమ్మకాయల చినరాజప్ప, మాజీ ఎంఎల్ఎలు నల్లమిల్లి రామకృష్ణారెడ్డి, వనమాడి కొండబాబు తదితరులు పాల్గొన్నారు.


సభకు హాజరైన టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు, (ఇన్‌సెట్‌లో మాట్లాడుతున్న చంద్రబాబునాయుడు)



సభావేదికంపైచంద్రబాబు, నాయకులు

స్పందన అర్జీలకు పూర్తిస్థాయి పరిష్కారం

ప్రజాశక్తి-అమలాపురం

జగనన్నకు చెబుదాం, ప్రజా ఫిర్యాదుల పరిష్కార వేదిక స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతప్తికరమైన పరిష్కార మార్గాలు పూర్తిస్థాయిలో చూపాలని జిల్లా కలెక్టర్ హిమాన్షు శుక్లా అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోనిగోదావరి భవన్‌లో జిల్లాస్థాయి జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమం జిల్లాస్థాయి అధికారులతో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కలెక్టరు హిమాన్షు శుక్లా, జాయింట్ కలెక్టర్ ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబుతో కలిసి ప్రజల వినతులను స్వీకరించారు. ఈ అర్జీలను సత్వరం పరిష్కారించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు కలెక్టర్ ఆదేశాలు జారీ చేసారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు- పేదలందరికీ ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉద్యోగ ఉపాధి అవకాశాలు, భూ వివాదాలకు తదితర సంబంధించి మొత్తం 214 అర్జీలు వచ్చాయి. కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల సమస్యల్ని సత్వరమే పరిష్కరించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జగనన్నకు చెబుదాం, స్పందన కార్యక్రమాన్ని నిర్వహిస్తోందన్నారు. అర్జీదారుల విన్నపాలను సావధానంగా విని ఆయా సమస్యలను క్షేత్రస్థాయిలో పూర్తిగా విచారించి ఆన్‌లైన్ చేస్తూ నిబంధనల మేరకు సంతప్తికరంగా పరిష్కారం చూపాలన్నారు. ఈ కార్యక్రమంలో అందిన ప్రతి వినతిని క్షుణ్ణంగా పరిశీలించి నాణ్యమైన పరిష్కారం ఇవ్వాలన్నారు. ఒకే అంశంపై పదే పదే అర్జీలు నమోదు కాకుండా, గడువు దాటిన అర్జీలు లేకుండా అధికారులు దృష్టి పెట్టాలని జిల్లా కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఎడి పి.నారాయణమూర్తి, వికలాంగులు సిఆర్‌ఒ వై.శ్రీరామ్ వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.


స్పందనలో అర్జీలు స్వీకరిస్తున్న కలెక్టర్

మిడ్డే మీల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-కాట్రేనికోన

మిడ్డే మీల్స్ కార్మికుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ మండల విద్యాశాఖ కార్యాలయం వద్ద కార్మికులు సోమవారం ధర్నా చేశారు. అనంతరం అధికారులకు వినతిపత్రం ఇచ్చారు. ప్రతినెలా 5వ తేదీ లోపు కార్మికుల వేతనాలు చెల్లించాలని, గ్యాస్‌ను పూర్తిగా ప్రభుత్వమే సరఫరా చేయాలని, పెరుగుతున్న ధరలకు అనుగుణంగా విద్యార్థుల మెనూ ఛార్జీలు పెంచాలని, ప్రమాద బీమా సౌకర్యం కల్పించాలని, వంట చేసేటప్పుడు ప్రమాదానికి గురైన కార్మికులకు రూ.10 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలని, ఇఎస్‌ఐ, పిఎఫ్ సౌకర్యం కల్పించాలని, రెండు జతల యూనిఫారం సమకూర్చాలని డిమాండ్ చేశారు. సిఐటియు మండల అధ్యక్షుడు విప్పర్తి మోహన్ రావు ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో మిడ్డే మీల్స్ మండల నాయకురాలు బొంతు పార్వతి, గుత్తుల కనకదుర్గ, సత్యవతి, ఇసుకపట్ల వీరమ్మ, సుభద్ర, సుశీల, రమావతి, నాగలక్ష్మి, సరస్వతి పాల్గొన్నారు.



నిరసన తెలుపుతున్న వర్కర్లు

ఇళ్ల స్థలాల రిజిస్ట్రేషన్స్‌కు సిద్ధం చేయాలి

ప్రజాశక్తి-అమలాపురం

రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా నిరుపేదల సొంతింటి కలను సాకారం చేయాలనే సంకల్పంతో ప్రవేశపెట్టిన నవరత్నాలు పేదలందరికీ ఇల్లు కార్యక్రమంలో భాగంగా ఇప్పటి వరకు అందించిన నివేశన స్థలాలను రిజిస్ట్రేషన్స్ కోసం సన్నద్ధం చేయాలని కలెక్టర్ హిమాన్షు శుక్లా సంబంధిత అధికారులను ఆదేశించారు. సోమవారం భూ పరిపాలన ముఖ్య కమిషనర్ జి.సాయి ప్రసాద్ అమరావతి నుంచి కలెక్టర్లు, జాయింట్ కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. నవరత్నాలు పేదలందరికీ ఇళ్ల పథకం ద్వారా ఇప్పటివరకు అందించిన ఇళ్ల స్థలాలను రిజిస్ట్రేషన్ కోసం సన్నద్ధం చేయాలని కలెక్టర్లకు దిశా నిర్దేశం చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ అనంతరం కలెక్టర్ అధికారులతో మాట్లాడుతూ స్థలాల మ్యాపింగ్ పూర్తి చేయాలని, ఇళ్ల స్థలాల లబ్ధిదారుల పేర్లు ఎదురుగా ప్లాట్ నెంబరు సర్వే నెంబర్ తప్పనిసరిగా ఉండాలని సూచించారు. సరిహద్దుల వివరాలు పూర్తిగా నమోదు చేయాలని సూచించారు. అన్ని ప్రక్రియలూ పూర్తిచేసి రిజిస్ట్రేషన్‌కు సన్నద్ధం కావాలన్నారు. ప్రతి గ్రామ సచివాలయంలో టెస్ట్ నమూనా రిజిస్ట్రేషన్లు ముందుగా నిర్వహించాలని సూచించారు. ప్రభుత్వం నిర్దేశించిన ఫిబ్రవరి 9 లోపు చక్కటి ప్రణాళిక సమన్వయంతో రిజిస్ట్రేషన్లు ప్రక్రియ పూర్తి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జెసి ఎస్.నుపూర్ అజయ్, డిఆర్‌ఒ సిహెచ్.సత్తిబాబు, భూసేకరణ సెక్షన్ సూపరింటెండెంట్ పి.సుబ్రహ్మణ్యం పాల్గొన్నారు.

ఘనంగా ఇమామ్ అలీ గంధోత్సవం

ప్రజాశక్తి-అమలాపురం

మహమ్మద్ ప్రవక్త సోదరుడు ఇమామ్ అలీ పుట్టినరోజును పురస్కరించుకుని అమలాపురంలో షియా ముస్లిములు భారీ ర్యాలీ నిర్వహించారు. వివిధ ప్రాంతాల్లో నుండి ప్రజలు 12వ వార్డులోని ఆస్తానే అబ్బాస్ ఏ పంజాకు చేరుకుని అక్కడి నుండి భారీ ర్యాలీగా ముస్లిం వీధి, ఖాజా బాబా దర్గా, తటవర్తి వారి వీధి, ముమ్మిడివరం గేటు మీదుగా అలీ కరీముల్లా షా దర్గా వరకూ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త మహమ్మద్ నిసార్ హుస్సేన్, కార్యదర్శి కర్రర్ హుస్సేన్ పాల్గొన్నారు.

విఆర్‌ఒల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ

ప్రజాశక్తి-అమలాపురం

గ్రామ రెవెన్యూ అధికారుల సంఘ ఆధ్వర్యంలో రూపొందించిన క్యాలెండర్‌ను కలెక్టర్ హిమాన్షు శుక్లా సోమవారం ఆయన ఛాంబర్‌లో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఎపి రెవెన్యూ జెఎసి రాష్ట్ర చైర్మన్ వివిఎస్.దివాకర్, విఆర్‌ఒల సంఘం జిల్లా అధ్యక్షుడు సాధనాల మల్లేశ్వరరావు, జిల్లా సహాధ్యక్షుడు మద్దాల బాపూజీ, పెద్దిరెడ్డి వెంకటేశ్వరరావు, వీరబాబు తదితరులు పాల్గొన్నారు.

విశ్రాంత ఉపాధ్యాయుడు అంబటి మృతి

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

గొల్లవిల్లికి చెందిన విశ్రాంత ఉపాధ్యాయుడు అంబటి సత్యనారాయణ (84) ఆదివారం రాత్రి గుండెపోటుతో మృతి చెందారు. ఆయనకు భార్య ఆదిలక్ష్మీదేవి కుమారుడు కుమార్తె ఉన్నారు. గొల్లవిల్లితోపాటు పలు ప్రాంతాల్లోని పాఠశాలల్లో ఆంగ్ల ఉపాధ్యాయునిగా సుమారు 30 ఏళ్ల పాటు ఆయన పని చేశారు. ఈ నెల 17, 18 తేదీల్లో గొల్లవిల్లి జెడ్‌పి ఉన్నత పాఠశాల పదో తరగతి రెండు బ్యాచ్‌ల పూర్వ విద్యార్థుల కలయిక కార్యక్రమాల్ల సత్యనారాయణను పూర్వ విద్యార్థులు ఘనంగా సత్కరించారు. రెండు రోజులు విద్యార్థులందరితో సరదాగా గడిపిన సత్యనారాయణ మృతి తమను కలచి వేసిందని విచారం వ్యక్తం చేశారు.

నేటి నుంచి కుష్టు నిర్మూలన పక్షోత్సవాలు

ప్రజాశక్తి-అమలాపురం

కుష్టు, ఎయిడ్స్, క్షయ వ్యాధి నివారణ విభాగం ఆధ్వర్యంలో మంగళవారం నుంచి ఫిబ్రవరి 13 వరకు పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు కలెక్టర్ హిమాన్షు శుక్లా తెలిపారు. సోమవారం స్థానిక కలెక్టరేట్‌లో తన ఛాంబర్‌లో ఆయన పక్షోత్సవాల పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మహాత్మా గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని ఈ పక్షోత్సవాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ పక్షోత్సవాలలో శరీరంపై స్పర్శ లేని మచ్చలు, చర్మంపై రాగిరంగు మచ్చలు, లావుగా మారిన నొప్పితో కూడి నరాలు, కాళ్లు లేదా చేతులు కండరాలలో బలహీనత, చేతులు పాదాలు నరాలలో తిమ్మరిగా అనిపించడం, నొప్పిగా అనిపించని పుండ్లు చేతులు పాదాలలో ఉండడం, కళ్లు పూర్తిగా మూసుకోపోవడం, చెవి తమ్మెలు మందంగా మారిపోవడం, చర్మంపై చెవి తమ్మెలపై బుడిపెలు ఉండడం, ఈ లక్షణాలు ఏమైనా ఉంటే వెంటనే వైద్య పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ వ్యాధికి సంబంధించి అన్ని రకాల వైద్య పరీక్షలు మల్టీ డ్రగ్ థెరపీ మందులు అన్ని ఆసుపత్రులలో ఉచితంగా లభ్యమవుతాయని కుష్టు వ్యాధి నియంత్రణ అధికారి అదనపు డిఎం అండ్ హెచ్‌ఒ సిహెచ్‌వి.భరత లక్ష్మి తెలిపారు. ఈ 15 రోజుల పాటు గ్రామ సచివాలయాలు, గ్రామ పంచాయతీల్లో అవగాహన కార్యక్రమాలతో పాటు చికిత్సలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ వ్యాధి లక్షణాలు పూర్తిస్థాయిలో కనిపించడానికి చాలా సమయం పడుతుందన్నారు. కావున ముందుగానే లక్షణాలు గుర్తించి వైద్య సేవలు పొందితే పూర్తిగా నయమవుతుందని తెలిపారు.

గ్రామాల్లో తాగునీటి సమస్య పరిష్కరించాలి

ప్రజాశక్తి-రామచంద్రపురం

కె.గంగవరం మండలంలోని అన్ని గ్రామాల్లో తాగునీటి సమస్యను వెంటనే పరిష్కరించాలని రాజ్యసభ సభ్యుడు పిల్లి సుభాష్ చంద్రబోస్ అధికారులను ఆదేశించారు. ఎంపిపి పంపన నాగమణి అధ్యక్షతన సోమవారం నిర్వహించిన మండల పరిషత్ సమావేశంలో ఎంపీ బోస్ పాల్గొని మాట్లాడారు. పలువురు సభ్యులు తాగునీటి సమస్య పరిష్కరించాలని ఆయనను కోరారు కూళ్ల, సుందరపల్లి, మసకపల్లి, ఎర్రపోతవరం, పాతకోట, కోటిపల్లిలో తాగునీటి సమస్య అధికంగా ఉందని, ఆయా గ్రామాల సర్పంచులు తెలిపారు. ఎర్ర పోతవరంలో రెండేళ్లుగా మంచినీటి ట్యాంకు పని చేయడం లేదని, గ్రామంలో 370 కొళాయిలు వేయాల్సి ఉండగా కాంట్రాక్టర్ 30 కుళాయిలు మాత్రమే వేశారనిసర్పంచ్ పిల్లి రాంబాబు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎఇ రామకృష్ణ దష్టికి తీసుకువచ్చారు. అనంతరం ఎంపీ బోస్ మాట్లాడుతూ వేసవి ప్రారంభమవుతున్న నేపథ్యంలో సమస్యను వెంటనే పరిష్కరించాలని ఆదేశించారు. తాగునీటి సమస్య పరిష్కారానికి నిధులు కొరత లేదని వెంటనే గ్రామాల్లోనూ మంచినీరు అందించే ఏర్పాట్లు చేయాలని దీనికి అవసరమైన ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. కొన్ని గ్రామాల్లో ఇళ్ల పట్టాలు ఇంకా ఇవ్వలేదని, జగనన్న కాలనీలకు రోడ్డు సదుపాయం లేక గృహ నిర్మాణాలు జరగటం లేదని పలువురు సభ్యులు తెలిపారు. కుందూరు, కె.గంగవరంలో భూసేకరణ కూడా జరగలేదని, అక్కడ ఇంకా లబ్ధిదారులకు పట్టాలు ఇవ్వలేదని సభ్యులు తెలిపారు. ఎన్‌ఆర్‌జిఎస్ పనుల్లో ఉపాధి కూలీలకు ఇప్పటి వరకు రూ.7 కోట్ల 99 లక్షలు కూలి పనులు నిమిత్తం చెల్లించామని, మొత్తం పనులు రూ.10 కోట్లకు పైగా నిర్వహించినట్లు గణపతి సభలో తెలిపారు. తామరపల్లి, బట్లపాలిక, బద్దిలంక వద్ద కాలువ సమస్యలు ఉన్నట్లు ఇరిగేషన్ ఎఇ సుబ్బారావు దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ ఎన్.శ్రీనివాస్, జెడ్‌పిటిసి ఓబులనేని వరలక్ష్మి, తహశీల్దారు వైద్యనాథ శర్మ, వైస్ ఎంపిపిలు నీతిపూడి మధుబాల, దూడల నాగేశ్వరరావు, డిసిఎంఎస్ డైరెక్టర్ పెట్టా శ్రీనివాసరావు, హౌసింగ్ డిఇ మల్లికార్జునరావు, ఆర్ అండ్ బి జెఇ కిషోర్ కుమార్, విద్యుత్ శాఖ ఎఇ శ్రీనివాసరావు, సిడిపిఒ వరాహలక్ష్మి, శేరిలంక పిహెచ్‌సి వైద్యులు మణి, పంపన సుబ్బారావు, తోకల శ్రీనివాస్, ఒ.రాజకుమార్, వాసంశెట్టి సూరిబాబు, కొప్పిశెట్టి లక్ష్మణ్ పాల్గొన్నారు.


మండల సమావేశంలో ప్రసంగిస్తున్న ఎంపీ బోస్

ఆర్థిక భరోసాతోనే మహిళా సాధికారత

ప్రజాశక్తి-ఆత్రేయపురం

ఆర్థిక భరోసాతోనే మహిళలు సాధికారత దిశగా అడుగులు వేస్తారని ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. సోమవారం ఆయన పేరవరం, ఆత్రేయపురంలో వైయస్సార్ ఆసరా నాలుగో విడత 13 వందల 62 మంది డ్వాక్రా గ్రూపులకు సబంధించి రూ.10 కోట్ల 32 లక్షల చెక్కును ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వంలో గతంలో ఎన్నడూ చూడని అభివద్ధి ప్రతాఇ గ్రామంలో జరుగుతోందని, రోడ్లు, పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు, ప్రభుత్వ భవనాలు ఇలా ప్రతి విభాగంలో చేసిన అభివృద్ధి పనులు స్పష్టంగా కనిపిస్తున్నాయని చెప్పారు. అనంతరం ఆత్రేయపురంలో ప్రభుత్వ ఆసుపత్రిలో రూ.50 లక్షలతో నిర్మించిన లాబ్, అదనపు సౌకర్యాల భవనాన్ని, రూ.7 లక్షలతో నిర్మించిన ఆయుష్ ఆసుపత్రి భవనాన్ని, రూ.43 లక్షలతో నిర్మించిన గ్రామ సచివాలయ భవనాన్ని, రూ.17.5 లక్షలతో నిర్మించిన వెల్నెస్ సెంటర్ భవనాన్ని ప్రజా ప్రతినిధులు పార్టీ శ్రేణులతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి కుండ అన్నపూర్ణ, జెడ్‌పిటిసి బోనం సాయి బాబా, ఆప్కా చైర్మన్ కప్పల శ్రీధర్, కనుమూరి శ్రీనివాసరాజు, సర్పంచ్ పాల నాగేశ్వరరావు, జైపాల్, చిలుకూరి బాబిరాజు, పోచిరాజు బాబూరావు, తూము సుబ్రమణ్యం, తదితరులు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



మీరే విషయాన్ని గొంతులు నొక్కేసి చెప్తే ఎలా సారూ..!!

89వ రోజు మహా సంకల్పయాత్ర

ప్రజాశక్తి-అమలాపురం

జనసేన పార్టీ నియోజకవర్గం ఇన్చార్జి శెట్టిబత్తుల రాజబాబు ఆధ్వర్యంలో చేపట్టిన మహా సంకల్పయాత్ర సోమవారం 89వ రోజుకు చేరింది. 17వ వార్డు భూపయ్య అగ్రహారంలో ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ వ్యతిరేక విధానాలను ప్రజలకు వివరించడంతో పాటు రాష్ట్రంలో సంక్షేమ పథకాలు ప్రతి పేదవాడికి అందాలంటే జనసేన తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రావాలని రాజబాబు అన్నారు. సుధా చిన్న, గుమ్మల తాతయ్య, మహాదశ నాగేశ్వరరావు, ఆకుల బుజ్జి, కడిమి చినబాబు, మామిడిపల్లి దొరబాబు, సందడి శ్రీనుబాబు పాల్గొన్నారు.

ముగిసిన ఆడుదాం ఆంధ్రా పోటీలు

ప్రజాశక్తి-కొత్తపేట

గ్రామీణ ప్రాంతాల్లో అందరికీ ఆరోగ్యంపై అవగాహన కల్పించడానికి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా ఆడుదాం ఆంధ్రా కార్యక్రమం చేపట్టినట్టు ప్రభుత్వ విప్, ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డి అన్నారు. స్థానిక ప్రజా ప్రతినిధులతో కలిసి సోమవారం ముగింపు పోటీల్లో ఆయన పాల్గొని విజేతలకు బహుమతులు అందచేశారు. నియోజకవర్గ స్థాయి పోటీలలో వివిధ విభాగాలలో విజేతలుగా నిలిచిన అందరికీ బహుమతులు అందజేశారు.

కౌన్సిల్ సమావేశం నుంచి చైర్మన్ వాకౌట్


ప్రజాశక్తి-ముమ్మిడివరం

అభివృద్ధి, సంక్షేమమే ధ్యేయంగా తాము పని చేస్తున్నామని, నిధులు దుర్వినియోగం అవుతున్నాయని ప్రతిపక్ష సభ్యులు ఆరోపిస్తున్నారని అభ్యంతరం వ్యక్తం చేస్తూ నగర పంచాయతీ చైర్మన్ కమిడి ప్రవీణ్ కుమార్ కౌన్సిల్ నుంచి వాకౌట్ చేశారు. సోమవారం చైర్మన్ ప్రవీణ్ కుమార్ అధ్యక్షతన కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. తొలుత 17 అంశాలతో కూడిన అజెండాను, 8 అంశాలతో కూడిన టేబుల్ అజెండాను ప్రవేశపెట్టి చర్చించారు. 11వ అంశంలో పేర్కొన్న రూ.15 లక్షలతో చేపట్టిన గ్రావెల్ పనుల్లో నాసిరకం మెటీరియల్ పెట్టి ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తున్నారని, దీనిపై సమగ్ర విచారణ చేపట్టాకే బిల్లును ఆమోదించాలని ప్రతిపక్ష ఫ్లోర్ లీడర్ బాలకృష్ణ పట్టుబట్టారు. దీనిపై చైర్మన్ ప్రవీణ్ కుమార్ కల్పించుకుని అభివృద్ధి చేస్తుంటే ఓర్వ లేక ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు నిరాధారమైన ఆరోపణలతో అడ్డుకోవాలని చూస్తున్నారన్నారు. దీనిపై ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తూ నాసిరకం మెటీరియల్‌పై సంబంధిత ఎఇ, కమిషనర్ వివరణ ఇవ్వాలని పట్టుబట్టారు. వీరి అభ్యంతరాలను ఖాతరు చేయకుండా చైర్మన్ సమావేశాన్ని కొనసాగించాలని ఆదేశించడంతో, ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు వివరణ ఇవ్వకపోతే వాకౌట్ చేస్తామని హెచ్చరిస్తూ, చైర్మన్ పోడియం వద్ద బైఠాయించి నిరసన తెలిపారు. 17వ వార్డు కౌన్సిలర్ బొంతు సత్య శ్రీనివాస్ కల్పించుకుని ప్రజల అభివృద్ధి, సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని బాక్స్ టెండర్‌లు పిలిచి త్వరితగతిన పనులు పూర్తి చేస్తున్నామని సమాధానమిచ్చినప్పటికీ ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు సంతప్తి చెంద లేదు. విచారణ అనంతరమే బిల్లులు ప్రవేశపెట్టి ఆమోదించాలని పట్టుబట్టారు. ప్రతిపక్ష కౌన్సిల్ సభ్యులు శాంతించక పోవడంతో చైర్మన్ ప్రవీణ్ కుమార్ అధ్యక్ష స్థానం నుంచి వెళ్లిపోయారు. ఈ సమావేశంలో నగర పంచాయతీ కమిషనర్ జి.లోవ రాజు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.



వైద్య విభాగ కార్యదర్శిగా ప్రసాద్

ప్రజాశక్తి-ఆలమూరు



వైసిపి జిల్లా వైద్య విభాగ ప్రధాన కార్యదర్శిగా మడికికి చెందిన యు.ప్రసాద్ బాబు నియమితులయ్యారు. పార్టీ ఆవిర్భావం నుంచి చురుకైనా పాత్ర పోషిస్తూ, ప్రభుత్వ పథకాలను ప్రజలకు చేరవేయడంలో ఆయన చేసిన కృషిని గుర్తించి ప్రభుత్వ విప్ చిర్ల జగ్గిరెడ్డి సిఫార్సు మేరకు ఈ పదవి రావడం తనకెంతో ఆనందకరమని ప్రసాద్‌బాబు తెలిపారు. ఎఎంసి చైర్మన్ యనమదల నాగేశ్వరరావు, వైసిపి మండల అధ్యక్షుడు తమ్మన శ్రీనివాసు, ఎంపిపి తోరాటి లక్ష్మణరావు, నెక్కంటి వెంకటరాయుడు (బుజ్జి), యు.సుందర విజయం, సర్పంచ్ యు.లక్ష్మి మౌనిక చిన్న, ఉప సర్పంచ్ పడమటి సుజాత రాంబాబు, పలువురు నాయకులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.

వ్యాసరచనలో విద్యార్థుల ప్రతిభ

ప్రజాశక్తి-మండపేట

ప్రపంచ మధుమేహ దినోత్సవం నవంబర్ 14ను పురస్కరించుకుని విజిఆర్ డయాబెటీస్ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ రాష్ట్రస్థాయిలో నిర్వహించిన వ్యాసరచన పోటీలలో మండలంలోని తాపేశ్వరం శ్రీ చైతన్య స్కూల్ విద్యార్థులు 12 మంది ఉత్తమ ప్రతిభ కనబరిచినట్టు ప్రిన్సిపల్ లక్ష్మీనారాయణ తెలిపారు. విజేతలకు డాక్టర్ బిక్కిన తాతబ్బాయి చౌదరి బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అభినందన సభలో ప్రిన్సిపల్ మాట్లాడుతూ తమ స్కూల్ నుండి 298 మంది విద్యార్థులు ప్రత్యేక బహుమతులతో పాటు ప్రశంస పత్రాలు అందుకున్నట్టు చెప్పారు. ఈ కార్యక్రమంలో డీన్ అరుణ్, ఇన్‌ఛార్జిలు సతీష్, ఉమ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

పురస్కార గ్రహీతలకు యుటిఎఫ్ ఘన సన్మానం

ప్రజాశక్తి - ఆలమూరు

75వ గణతంత్ర దినోత్సవం సందర్భంగా ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్న వారిని సోమవారం యుటిఎఫ్ ఆధ్వర్యంలో ఘనంగా సత్కరించారు. ఎంపిడిఒ కె.జాన్ లింకన్, తహశీల్దారు ఐపి.శెట్టి, ఎంఇఒ పి.శాలెం రాజును ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా పలువురు అవార్డు గ్రహీతలను ప్రశంసించారు. గుమ్మిలేరు సర్పంచ్ గుణ్ణం రాంబాబును కూడా సన్మానించారు. వైసిపి మండల కన్వీనర్ తమ్మన శ్రీనివాస్, యుటిఎఫ్ నేతలు వైవివి రమణ, అద్దరి శ్రీనివాసరావు, పివివిజిఎస్ఎన్.మూర్తి, జి.భాస్కర్ రెడ్డి, కెవిఆర్.బాపూజీ, ఎన్.కృష్ణమోహన్ పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దుకాణం దహనం

ప్రజాశక్తి - తాళ్లరేవు

స్థానిక పంచాయతీ చెరువుగట్టు సెంటర్లో మట్టపర్తి తాతారావుకు చెందిన జనరల్ స్టోర్ దుకాణం విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో దహనం అయ్యింది. స్థానికులు ఇచ్చిన సమాచారంతో అగ్నిమాపక సిబ్బంది మంటలను అదుపు చేసేందుకు ప్రయత్నించినా ఫలితం లేకపోయింది. అప్పటికే షాపు పూర్తిగా దహనం అయ్యింది. ఆదివారం తెల్లవారుజామున జరిగిన ఈ ప్రమాదంలో దుకాణంలోని నాలుగు ఫ్రిజ్‌లతోపాటు, ఒక ఇన్వర్టర్, హోమ్ థియేటర్, రీఛార్జ్ మొబైల్స్, ఇతర సామాగ్రి సుమారు రూ. 5 లక్షల వరకు నష్టం వాటిల్లిందని రెవెన్యూ అధికారులు తెలిపారు. దుకాణం పైనే ఆధారపడి జీవిస్తున్నామని బాధితుడు మట్టపర్తి తాతారావు తెలిపారు. బాధితుడిని ఆదు కోవాలని ఎఎంసి చైర్మన్ కుడుపూడి శివన్నా రాయణ, ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ టేకు మూడి ఈశ్వరరావు తహశీల్దార్ ఎస్.పోతురాజును కోరారు.

పిచ్చి కుక్క స్వైర విహారం

ప్రజాశక్తి-కాట్రేనికోన

కాట్రేనికోనలోని సుబ్బారాయుడు గుడి ప్రాంతంలో సోమవారం మధ్యాహ్నం పిచ్చికుక్క స్వైర విహారం చేసింది. ముగ్గురు మనుషులను కరవడంతో పాటు పరిసరాలలో సంచరిస్తున్న కుక్కలను కరిచింది. దీంతో స్థానికులు భయభ్రాంతులయ్యారు. యువకులు కర్రలతో తరిమి కొట్టగా కొత్తపాలెం వైపు పారి పోయింది. గాయాలైన బాధితులు కాట్రేనికోన పిహెచ్‌సికి తరలించారు. అక్కడ ర్యాబిస్ వ్యాక్సిన్ లేదని చెప్పడంతో హుటాహుటిన అమలాపురం వెళ్లారు. స్థానిక పిహెచ్‌సిలో ముందు జాగ్రత్తగా వ్యాక్సిన్ నిల్వ ఉంచక పోవడంతో స్థానికులు నిరసన వ్యక్తం చేస్తున్నారు.

బైకులు ఢీకొని బాలుడు మృతి

ప్రజాశక్తి - చాగల్లు

రెండు బైకులు ఢీకొన్న ప్రమాదంలో బాలుడు మృతి చెందాడు. ఈ ఘటన ఊనగట్లలో చోటు చేసుకుంది. బ్రాహ్మణగూడెం గ్రామానికి చెందిన ఎల్లె వెంకటకృష్ణ తన భార్య, ఇద్దరు కుమారులతో కలిసి బైకుపై పంగిడి వైపు వెళ్తున్నారు. వారు ఊనగట్ల సమీపానికి వచ్చేసరికి ఊనగట్ల నుంచి నిడదవోలు వైపు బైకుపై వెళ్తున్న వ్యక్తి ఎదురుగా వచ్చి ఢీకొన్నాడు. ఈ ప్రమాదంలో వెంకటకృష్ణ కుమారుడు రిషిత్‌కుమార్ తలకు తీవ్రగాయమైంది. వెంటనే చిన్నారిని రాజమహేంద్రవరంలో ఓ ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో రిషిత్‌కుమార్(9) మృతి చెందాడు. వెంకటకృష్ణ ఫిర్యాదు మేరకు ఎస్ఐ పి.నాగరాజు కేసు నమోదు చేశారు.

పురుగుల మందు తాగిన వ్యక్తి మృతి

ప్రజాశక్తి - గండేపల్లి

మండలం నీలాద్రిరావు పేట గ్రామానికి చెందిన నక్క భవాని ప్రసాద్ (34) ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. అతనిని రాజానగరం జిఎస్ఎల్ ఆసుపత్రి తరలించారు. సోమవారం పరిస్థితి విషమించడంతో మృతి చెందాడు. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు హెచ్‌సి రామారెడ్డి తెలిపారు.

చోరీ కేసులో రిమాండ్

ప్రజాశక్తి - ఉండ్రాజవరం

బంగారు వస్తువుల చోరీ కేసులో నిందితునికి రిమాండ్ విధించారని ఎస్ఐ వి.అప్పలరాజు తెలిపారు. మండలంలోని పాలంగిలో ఏడాది క్రితం ఒక ఇంటి తాళాలు పగులగొట్టి బంగారు వస్తువులు చోరీ చేశారు. ఇంటి యజమాని మాగాపు చినబాబు ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు. పాలకొల్లుకు చెందిన ఈతకోట రాజ్‌కుమార్‌ను నిందితునిగా నిర్ధారించారు. అతన్ని అరెస్టు చేసి కోర్టు హాజరుపరిచామని ఎస్ఐ తెలిపారు.

పేకాడుతున్న ఐదుగురు అరెస్ట్

ప్రజాశక్తి-కడియం

మండలంలో జేగురుపాడు శివారు పాములమెట్ట ప్రాంతంలో పేకాడుతున్న ఐదుగురిని అరెస్టు చేశామని సిఐ బి.తులసీధర్ తెలిపారు. వారి నుంచి రూ.2,520 స్వాధీనం చేసుకున్నామన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేకాడుతున్నారనే సమాచారం డిఎస్‌పి కె.శ్రీనివాసులు పర్యవేక్షణలో కడియం పోలీసులు దాడి చేసి నిందితులను పట్టుకున్నారన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేశామని తెలిపారు.

'రానున్నది టిడిపి ప్రభుత్వమే'

ప్రజాశక్తి - యు.కొత్తపల్లి

రానున్న ఎన్నికల్లో టిడిపి అత్య ధిక మెజార్టీతో ప్రభు త్వం ఏర్పాటు చేస్తుం దని పిఠాపురం మాజీ ఎంఎల్ఎ ఎస్‌వి ఎస్ఎన్.వర్మ అన్నా రు. సోమ వారం నాగులపల్లిలో మన ఇంటికి మన వర్మ అనే కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. ప్రతి ఇంటికి తిరుగుతూ టిడిపి అధికారం చేపట్టిన తర్వాత చేపట్టబోయే సూపర్ సిక్స్ పథకాలను గ్రామస్తులకు వివరించారు. అన్ని విధాలుగా వైఎస్ఆర్‌సిపి ప్రభుత్వం అన్ని విధాలుగా విఫలమైందని తెలిపారు. ఎన్నికలు ఎప్పుడు వస్తాయని గెలిపించేందుకు ప్రజలు ఎదురు చూస్తున్నారని వర్మ అన్నారు.

5 నుంచి జన విజ్ఞాన వేదిక కళాజాతా



సమావేశంలో మాట్లాడుతున్న జెవివి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్

ప్రజాశక్తి - పెద్దాపురం

రాష్ట్ర వ్యాప్తంగా ప్రజల్లో శాస్త్రీయ దృక్పథాన్ని పెంపొందించే లక్ష్యంతో ఫిబ్రవరి 5 నుంచి జన విజ్ఞాన వేదిక ఆధ్వర్యంలో కళాజాతా ప్రారంభమవుతుందని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మురళీధర్ అన్నారు.స్థానిక యాసలపు సూర్యారావు భవనంలో సోమవారం ప్రారంభమైన కళారూపాల శిక్షణ తరగతుల ప్రారంభ సభలో ఆయన మాట్లాడారు. ఈ జాతాకు సంబంధించిన రాష్ట్రస్థాయి శిక్షణా కార్యక్రమాలు యాసలపు సూర్యారావు భవనంలో ప్రారంభమయ్యాయన్నారు. ఈ శిక్షణా శిబిరాన్ని జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు గాదే సుబ్బారెడ్డి ప్రారంభించారని, ఇప్పటికే రాష్ట్రంలో రచయితల వర్క్ షాపు జరిగిందన్నారు. దీనికి కొనసాగింపుగా పాటల రికార్డింగ్ పూర్తిచేసుకుని జాతా ప్రారంభమవుతుందన్నారు. రాష్ట్రంలోని అన్ని జిల్లాల్లో ఈ జాతా ద్వారా కళాకారులు కళారూపాలు ప్రదర్శిస్తారన్నారు. నివాస ప్రాంతాల కేంద్రీకరణగా ఈ జాతా నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జన విజ్ఞాన వేదిక రాష్ట్ర నాయకులు త్రిమూర్తులు రెడ్డి, శ్రీరాములు, ప్రజానాట్యమండలి రాష్ట్ర అధ్యక్షులు పి.మంగరాజు తదితరులు పాల్గొన్నారు.

కళాశాలకు నూతన భవనం నిర్మించాలి



స్పందనలో కలెక్టర్‌తో మాట్లాడుతున్న ఎస్ఎఫ్ఐ నాయకుడు సూరిబాబు

ప్రజాశక్తి - కాకినాడ

నగరంలోని పిఆర్ ఒకేషనల్ కళాశాలకు నూతన భవనం నిర్మించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కమిటీ కోరింది. ఈ మేరకు సోమవారం జరిగిన స్పందన కార్యక్రమంలో కలెక్టర్ కృతికా శుక్లాను కలిసి వినతిపత్రం అందిందించారు. ఈ సందర్భ:గా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఎం.గంగా సూరిబాబు, నగర అధ్యక్ష, కార్యదర్శులు సంజయ్, వాసుదేవ్ మాట్లాడుతూ జిల్లాలో ఉన్నటువంటి ఏకైక ఒకేషనల్ జూనియర్ కళాశాల కాకినాడ పిఆర్ ఒకేషనల్ కాలేజీలోనే ఉందని, ఇందులో దాదాపు 800 మంది విద్యార్థులు విద్యను అభ్యసిస్తున్నారని తెలిపారు. గత రెండు సంవత్సరాల నుంచి విద్యార్థులకు తరగతి గదులు లేకుండా పోయాయని అన్నారు. జనరల్ కాలేజీలో ఒకేషనల్ విద్యార్థులను ఉంచి తరగతులు నిర్వహిస్తున్నారని కలెక్టర్ దృష్టికి తీసుకొచ్చారు. జనరల్ విద్యార్థులకి, ఒకేషనల్ విద్యార్థులకు సరైన క్లాసులు జరక్క ఇబ్బంది పడుతున్నారన్నారు. గతంలో పిఆర్ ఒకేషనల్ విద్యార్థులకు భవనం ఉండేదని, దానిని కూల్చివేయడం వల్లే ఈ పరిస్థితికి కారణమన్నారు. కావున తక్షణమే నూతన భవనాన్ని నిర్మించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.

యానాం వార్తలు

పుదుచ్చేరి ప్రభుత్వ నూతన సిఎస్‌గా శరత్ చౌహాన్

ప్రజాశక్తి - యానాం



పుదుచ్చేరి ప్రభుత్వ నూతన ప్రధాన కార్యదర్శిగా శరత్ చౌహాన్‌ను నియమిస్తూ మినిస్ట్రీ హోమ్ అఫైర్స్ సర్వీసెస్ డైరెక్టర్ బిజి.కృష్ణన్ సోమవారం ఉత్తర్వులు జారీ చేశారు. ఇప్పటివరకు ప్రధాన కార్యదర్శిగా పనిచేసిన రాజీవ్ వర్మ చండీగఢ్‌కు బదిలీ అయ్యారు.

31న మత్స్యకారుల ధర్నా

ప్రజాశక్తి - యానాం

తమకు రావాల్సిన నష్ట పరిహారాన్ని చెల్లించాలనే డిమాండ్‌తో యానాం మత్స్యకారుల ధర్మపోరాట యాత్ర పేరుతో ఈ నెల 31న మత్స్యకారుల ధర్నాను నిర్వహిస్తున్నట్లు మత్స్యకార యువత వెల్లడించింది. ఒఎన్‌జిసి సంస్థ నుంచి తమకు రావలసిన వేట నష్టపరిహారం ఇవ్వడంలో ప్రభుత్వం, అధికారులు కాలయాపన చేస్తున్నారని యువత ఆరోపించింది. ఈ నెల 30, 31 తేదీల్లో రెండు రోజులపాటు ధర్నా చేయాలని అధికారుల అనుమతి కోసం ప్రయత్నించామని, అయితే 30న గాంధీ వర్ధంతిని పురస్కరించుకుని అనుమతి నిరాకరించారని తెలిపారు. అందుకే 31వ తేదీ ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 5 గంటలకు వరకూ ఈ ధర్నా జరుగుతుందని చెప్పారు. ఈ ధర్నాలో మత్స్యకార గ్రామాల ప్రజలు పెద్దఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.

పార్టీలోకి ఎవరొచ్చినా ఆహ్వానిస్తా...

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్



జ్యోతుల నెహ్రూను పూలమాలతో సత్కరిస్తున్న టిడిపి శ్రేణులు

టిడిపిలోకి ఎవరు వచ్చినా ఆహ్వానిస్తామని టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు జ్యోతుల నెహ్రూ అన్నారు. మండలంలోని కాట్రావులపల్లి గ్రామానికి చెందిన 500 మంది వైసిపి నుంచి టిడిపిలో చేరారు. వీరికి ఆయన పార్టీ కండువాలను కప్పి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రైతుల పరిస్థితి దారుణంగా ఉందని, రైతు ధాన్యం అమ్ముకోలేని స్థితిలో ఉన్నాడని అన్నారు. అమ్మ ఒడి ఏ విధంగా అమలు చేశాడో వివరించారు. మధ్య నిషే ధం అని మాయమాటలు చెప్పి మద్యాన్ని 25 సంవత్సరాలు తాకట్టు పెట్టాడన్నారు. ఈ నియోజక వర్గంలో నాలుగు అంశాల ప్రామాణికంగా రేపు రాబోయే రోజుల్లో నియోజకవర్గం అభివృద్ధి చేస్తానని చెప్పారు. రాబోయేది టిడిపి, జనసేన సంకీర్ణ ప్రభుత్వమేనని అన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు ఎస్‌విఎస్.అప్పలరాజు, ముసిరెడ్డి నాగేశ్వరావు మారిశెట్టి భద్రం, జీను మణిబాబు, కొత్త కొండబాబు, సుంకర సీతారామయ్య పాల్గొన్నారు.

4న రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన

ప్రజాశక్తి - సామర్లకోట రూరల్



ఎడ్ల పరుగు ప్రదర్శన(ఫైల్ ఫొటో)

సామర్లకోటలో ఫిబ్రవరి 4న రాష్ట్రస్థాయి ఎడ్ల పరుగు ప్రదర్శన నిర్వహిస్తున్నట్లు కుమార రామ భీమేశ్వర ఎడ్ల పరుగు ప్రదర్శన కమిటీ ప్రతినిధులు రామకృష్ణ, కాటూరి జానకిరామ్ సోమవారం ఓ ప్రకటనలో తెలిపారు. సామర్లకోట - ఉండూరు రోడ్డులోని ఎన్ఎఫ్‌సిఎల్ రోడ్డులో ఈ పోటీలు ఉదయం 7 గంటల నుంచి ప్రారంభం అవుతాయని తెలిపారు. ఈ ప్రదర్శనను కాకినాడకు చెందిన చంద్రమౌళి చారిటబుల్ ట్రస్ట్ అధినేత గుణ్ణం చంద్రమౌళి ప్రారంభిస్తారన్నారు. మున్సిపల్ మాజీ చైర్మన్ డాక్టర్ చందలాడ అనంత పద్మనాభం, రైతు చందలాడ పద్మారాజు పాల్గొంటారని తెలిపారు. రాష్ట్ర వ్యాప్తంగా అనేక ప్రదర్శనల్లో అవార్డులు పొందిన ఎడ్ల జతలు ఈ ప్రదర్శనలో పాల్గొంటాయని, జూనియర్, సీనియర్ విభాగాలుగా ఈ పోటీలను నిర్వహిస్తామని తెలిపారు

కొనసాగిన న్యాయవాదుల దీక్షలు

ప్రజాశక్తి - ఏలేశ్వరం

రాష్ట్ర ప్రభుత్వం తీసుకొచ్చిన ల్యాండ్ టైటిలింగ్ యాక్ట్-2022కు వ్యతిరేకంగా ప్రత్తిపాడు కోర్ట్ ఆవరణలో న్యాయవాదులు చేపట్టిన రిలే దీక్షలు సోమవారం కొనసా గాయి. ఈ సందర్భంగా ప్రత్తిపాడు బార్ అసోసియేషన్ అధ్యక్షుడు చిట్టంశెట్టి పుల్లయ్య మాట్లాడుతూ ప్రభుత్వం అడ్డ గోలుగా తీసుకొచ్చిన చట్టం వలన పేద, మధ్య తరగతి వర్గాల ఆస్తులకు రక్షణ కరువవుతుందన్నారు. ఈ చట్టం అమలు వలన భూ యజమానికి తెలియకుండా హక్కులు వేరే వారికి మార్చే అధికారం రెవెన్యూ శాఖకు ఉంటుందన్నారు. చట్టం అడ్డుపెట్టుకుని పెత్తందారులు, భూస్వాములు సులభంగా రెవెన్యూ శాఖను ప్రభావితం చేసి చిన్న, సన్న కారు రైతుల ఆస్తులను అన్యాక్రాంతం చేసే అవకాశం ఉందన్నారు. ఈ చట్టాన్ని వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో న్యాయవాదులు చలంకూరి రామకృష్ణ, మల్లేశ్వరరావు, లోవదుర్గ, అశోక్ కుమార్, అజయ్‌కుమార్, కె.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

వైసిపి గెలుపునకు కృషి చేయాలి

ప్రజాశక్తి - గండేపల్లి

రాబోయే ఎన్నికల్లో వాలంటీర్లు వైసిపి విజయానికి తమ వంతు కృషి చేయాలని నియోజకవర్గ వైసిపి ఇన్‌ఛార్జ్ తోట నర సింహం అన్నారు. సోమ వారం మండల వాలంటీర్ల ఆత్మీయ సమావేశం ఎంపిపి చలగళ్ళ దొరబాబు ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాలంటీర్లకు రాబోయే రోజుల్లో జగన్ పెద్ద పీట వేస్తారన్నారు. వాలంటీరర్ల ద్వారానే పథకాలన్నీ ప్రజలకు చేరుతున్నాయన్నారు. గ్రామాల్లో సమస్యలను తన దృష్టికి తీసుకొస్తే పరిష్కారానికి కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో మద్దిపట్ల రామకృష్ణ, రామకుర్తి మూర్తి, తోండాపు రమణారెడ్డి, సానిపిని తారకం, ఓబిన్ని వీరబాబు, కుంచే చినబాబు, తదితరులు పాల్గొన్నారు.

డిఎస్‌పి కార్యాలయాన్ని పరిశీలించిన ఎస్‌పి

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక డిఎస్‌పి కార్యాలయాన్ని జిల్లా ఎస్‌పి సతీష్‌కుమార్ సోమవారం సందర్శించారు. వార్షిక తని ఖీల్లో భాగంగా కార్యాలయం లోని రికార్డులను ఆయన పరిశీలించారు. ఈ కార్య క్రమంలో డిఎస్‌పి లతాకుమారి పాల్గొన్నారు.

కాండ్రకోటలో క్షుద్ర పూజల కలకలం

ప్రజాశక్తి - పెద్దాపురం

మండలం కాండ్రకోట గ్రామంలో గత కొన్ని రోజులుగా పలు ఇళ్లకు సంబంధించిన వాకిళ్లలో పువ్వులు, పసుపు, కుంకుమలతో ముగ్గుల దృశ్యాలు ప్రజల్లో కలకలాన్ని రేపుతున్నాయి. గ్రామంలోని యువకులు క్షుద్ర పూజలు చేసే వారిని పట్టుకునేందుకు రాత్రి సమయంలో గస్తీ తిరుగుతున్నారు. ఈ నేపథ్యంలో సోమవారం ఎస్ఐ వి.సురేష్ కాండ్రకోట గ్రామాన్ని సందర్శించారు. పలు వీధుల్లో పర్యటించి ఇటువంటి వదంతులు నమ్మవద్దని కోరారు. ఎటువంటి క్షుద్రపూజలను నమ్మవద్దని అవగాహన కల్పించారు.

నూరు శాతం పన్నులు వసూలు చేయాలి

కరప : ఇంటి పన్నులను 100 శాతం వసూలు చేయాలని డివిజినల్ పంచాయతీ విస్తరణ అధికారి పి.అన్నామణి అధికారులను ఆదేశించారు. సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో పంచాయతీ కార్యదర్శుల సమావేశం మండల పంచాయతీ విస్తరణాధికారి ఎస్.శ్రీనివాసరావు అధ్యక్షతన జరిగింది. ఆయన మాట్లాడుతూ ఫిబ్రవరి నెల చివరి నాటికి 100 శాతం పన్నులు వసూళ్లు చేయాలన్నారు. అనంతరం ఎస్‌డబ్ల్యుపిసి షెడ్లను పరిశీలించి వాటి పురోగతిని అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శులు డిజిటల్ అసిస్టెంట్లు, జూనియర్ అసిస్టెంట్లు, డేటా ఎంట్రీ ఆపరేటర్లు పాల్గొన్నారు.

భారత సేవారత్న అవార్డులను అందుకున్న తాతీలు, రాజు

ప్రజాశక్తి - కరప

కరప మాజీ సర్పంచ్ పోలిశెట్టి తాతీలు, మానవత్వం స్వచ్ఛంద సేవ సంస్థ అధ్యక్షులు జొన్నలగడ్డ రాజు భారత సేవారత్న అవార్డులను అందుకున్నారు. విశాఖపట్నంలో తాసుబెల్లి ఫౌండేషన్ సిల్వర్ జూబ్లీ ఉత్సవాలను పురస్కరించుకుని వారు ఈ అవార్డులకు ఎంపికయ్యారు. పోలిశెట్టి తాతీలు 88 సార్లు రక్తదానం చేశారు. నిత్యం ప్రజల మధ్య ఉంటూ అనేక సేవా కార్యక్రమాలు చేస్తూ ముందుకు సాగుతున్నారు. ఈ సేవలకు గుర్తింపుగా అవార్డు అందుకోవడం చాలా సంతోషంగా ఉందని ఆయన తెలిపారు

బాధిత కుటుంబాలకు పరామర్శ

మండపేట : పట్టణంలో ఇటీవల మరణించిన పలువురి కుటుంబాలను మున్సిపల్ చైర్‌పర్సన్ పతివాడ నూక దుర్గారాణి సోమవారం పరామర్శించారు. ఉందుర్తి సత్తిబాబు, కైసర్ల రాఘవ, పెంకే చంద్రమ్మ కుటుంబాల సభ్యులను ఆమె పరామర్శించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ సవరపు సతీష్, కొల్లి చిన్న పాల్గొన్నారు.

ఏడిదలో 'బాబు ష్యూరిటీ..'

మండపేట : ఏడిదలో బాబు ష్యూరిటీ-భవిష్యత్ గ్యారంటీ కార్యక్రమంలో భాగంగా ఎంఎల్ఎ వేగుళ్ల జోగేశ్వరరావు టిడిపి నాయకులతో కలిసి ఇంటింటికీ వెళ్లి ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు, నిరుద్యోగులు, యువత, రైతులను దృష్టిలో పెట్టుకుని టిడిపి సూపర్ సిక్స్ పథకాలు రూపొందించిందన్నారు. వైసిపి ప్రభుత్వం నవరత్నాల పేరుతో అందరికీ సంక్షేమాన్ని అందిస్తామంటూ కేవలం కొందరికి మాత్రమే పథకాలు అందించారన్నారు.

పలువురికి ఎంఎల్‌సి తోట పరామర్శ

కపిలేశ్వరపురం : కేదార్లంకలో ఇటీవల మృతి చెందిన పలువురి కుటుంబాలను ఎంఎల్‌సి తోట త్రిమూర్తులు సోమవారం పరామర్శించారు. కేదార్లంకలో వీధి చిన రామయ్య, మేటి నాగేష్ కుటుంబ సభ్యులను, మద్దింశెట్టి శాంతమ్మ కుటుంబ సభ్యులను, జల్లిగంపల వెంకటలక్ష్మి కుటుంబ సభ్యులను ఆయన పరామర్శించారు. ఆయన వెంట గ్రామ సర్పంచ్ వీధి వెంకటరెడ్డి, యర్రంశెట్టి నాగేశ్వరరావు, పోలిశెట్టి గణేష్, వైస్ సర్పంచ్ యర్రంశెట్టి సత్తిబాబు, సచివాలయ కన్వీనర్లు యర్రంశెట్టి నాగేంద్ర, కాశి శ్రీను, మద్దింశెట్టి దొరబాబు, కొండేటి జానకిరామయ్య, వీధి రాజు, పులిమే నాని, యర్రంశెట్టి బుజ్జి, దాకే వెంకన్న, నామని శ్రీను తదితరులు ఉన్నారు.

జల్‌జీవన్ మిషన్ ద్వారా రక్షిత తాగునీరు

ప్రజాశక్తి -మామిడికుదురు



పనులకు శంకుస్థాపన చేస్తున్న ఎంఎల్ఎ, జెడ్‌పి చైర్మన్

ఇంటింటికీ రక్షిత తాగు నీరు అందించడమే జలజీవన్ మిషన్ లక్ష్యమమని ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, జెడ్‌పి చైర్మన్ విప్పర్తి వేణుగోపాల్ అన్నారు. సోమవారం జల జీవన్ మిషన్ నిధులతో పలు నిర్మాణ పనులకు వారు శంకుస్థాపన చేశారు. మామిడికుదురు పరిధిలో రూ.6.42 కోట్లతో 10 గ్రామాల్లో, పి.గన్నవరం పరిధిలో రూ.8.89 కోట్లతో 17 గ్రామాల్లో, అంబాజీపేటలో రూ.11.33 కోట్లతో 13 గ్రామాలలో, అయినవిల్లి పరిధిలో రూ.7.20 కోట్లతో 14 గ్రామాల్లో ఇంటింటికీ తాగునీరు అందించే కార్యక్రమాల్లో భాగంగా పైపు లైన్లు, వాటర్ ట్యాంక్ నిర్మాణ పనులకు ఆయా మండల పరిషత్ కార్యాలయాల వద్ద సామూహిక శిలాఫలకాలతో భూమి పూజచేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపిపిలు, జెడ్‌పిటిసిలు, సర్పచులు, ఎంపిటిసిలు, మండల అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, నాయకులు పాల్గొన్నారు.

అట్రాసిటీ చట్టంపై అవగాహన

కొత్తపేట : స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సోమవారం అట్రాసిటీ నిరోధక చట్టంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ సదస్సులో కొత్తపేట డిఎస్‌పి కెవి.రమణ, తహశీల్దారు జిడి.కిశోర్ మాట్లాడారు. ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీల నిరోధక చట్టం రాజ్యాంగ హక్కులు, గౌరవాన్ని నిలబెట్టేందుకు ఉద్దేశించిన ప్రగతిశీల చట్టం అన్నారు. శతాబ్దాలుగా భారతీయ సమాజాన్ని పీడిస్తున్న కుల ఆధారిత వివక్ష, హింస, అణచివేతను ఎదుర్కోవడానికి ఇది ఒక శక్తివంతమైన సాధనం అన్నారు. అమండా చైర్మెన్ గొల్లపల్లి డేవిడ్ రాజు, గుడిపాటి ప్రవీణ్ కుమార్, బుసి జయలక్ష్మి భాస్కర్, నెల్లి లక్ష్మీపతి, కిషోర్, జక్కల అరుణ్ కుమార్, పంచాయితి కార్యదర్శి వి.రమణ్ పాల్గొన్నారు.

'జన్మభూమి' హాల్ట్ కోసం వినతి

మండపేట : ద్వారపూడిలో జన్మభూమి ఎక్స్‌ప్రెస్‌కు హాల్ట్ ఇవ్వాలని కోన సత్యనారాయణ, కంకటాల మురళీకృష్ణ, నాగులపల్లి శ్రీనివాస్ కేంద్ర మంత్రి నారాయణ స్వామి కలిసి వినతి పత్రం అందించారు. పుణ్యక్షేత్రం అయ్యప్ప స్వామి దేవాలయం, పేరుగాంచిన వస్త్ర వ్యాపార సంస్థలతో పలు గ్రామాల ప్రజల ద్వారపూడి రైల్వే స్టేషన్‌కు రాక పోకలు సాగిస్తుంటారని తెలిపారు. ప్రయాణికుల అవసరాలను దష్టిలో ఉంచుకుని జన్మభూమి రైలుకు హాల్టు ఇవ్వవలసినదిగా విజ్ఞప్తి చేశారు.

స్పందన ద్వారా సమస్యల సత్వర పరిష్కారం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్పందన ద్వారా సమస్యలు సత్వర పరిష్కారం జరుగుతాయని ఆర్‌డిఒ జె.సీతా రామారావు అన్నారు. సోమవారం నిర్వహించిన స్పందన కార్యక్రమంలో భూమి రీ సర్వే చేయాలని, పట్టాదారు పాస్ పుస్తకంలో పేర్లు మార్చాలని, ఆక్రమణకు గురైన స్థలాలను గుర్తించి న్యాయం చేయాలని తదితర సమస్యలపై ఫిర్యాదులు అందాయన్నారు. వెంటనే పరిష్కరిం చేలా ఆదేశాలు జారీ చేసినట్లు ఆర్‌డిఒ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిడిపిఒ జి ఉష, కార్యాలయం ఎఒ వెంకటలక్ష్మి, డిటి భాను కుమార్ పాల్గొన్నారు.

క్రీడాకారులకు ఎంఇఒల అభినందన

ప్రజాశక్తి-అంబాజీపేట



క్రీడాకారులను అభినందిస్తున్న ఎంఇఒలు

రాజస్థాన్‌లో ఈ నెల 19 నుంచి జరిగిన టైక్వాండో జాతీయస్థాయి మహిళా విభాగం పోటీల్లో అంబాజీపేట మండలానికి చెందిన ముగ్గురు క్రీడాకారులు ప్రథమ, ద్వితీయ, తతీయ స్థానాలు కైవసం చేసుకున్నారు. ఈ సందర్భంగా మండల విద్యాశాఖాధికారులు ఎంఇఒ-1 కె.వెంకటేశ్వరరావు, ఎంఇఒ-2 మోకా ప్రకాష్ సోమవారం విజేతలైన కుసుమ వైష్ణవి (ప్రథమ), బొక్కా హేమలత సౌమ్య (ద్వితీయ), పితాని బార్గవి శ్రీకళ (తతీయ) కోచ్ పి.త్రిమూర్తులను అభినందించారు. జాతీయ స్థాయిలో అంబాజీపేట క్రీడా స్ఫూర్తిని నిలపడం ప్రసంశనీయమని వారు కొనియాడారు.

దిశ చట్టంపై బాలికలకు అవగాహన

ప్రజాశక్తి-రామచంద్రపురం

ప్రభుత్వం రూపొందించిన 'దిశ ' చట్టం గురించి కె.గంగవరం హైస్కూల్లో సోమవారం అవగాహన సదస్సు నిర్వహించారు. సదస్సులో బాలికలు తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి దిశ పోలీస్ స్టేషన్ ఎస్ఐ డి.రాజ్యలక్ష్మి, ఎఎస్ఐ రషీద వివరించారు. చట్టంఉపయోగాలు అత్యవసర సమయాల్లో వాటిని బాలికలు ఏ విధంగా సద్వినియోగం చేసుకోవాలనే విషయాలను వివరించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం పివి.రావు, ఉపాధ్యాయులు బ్రహ్మానందం, ఏడుకొండలు, శ్రీనివాస్, రాఘవ కుమారి, ఎన్.భీమరాజు పాల్గొన్నారు.

సమగ్ర శిక్ష ఎపిసిగా మధుసూదన్ రావు

ప్రజాశక్తి-ముమ్మిడివరం

జిల్లా సమగ్ర శిక్ష అడిషనల్ ప్రాజెక్ట్ కోఆర్డినేటర్ గా ఎ.మధుసూదన్ రావు సోమవారం బాధ్యతలు చేపట్టారు. ముమ్మిడివరం నగర పంచాయతీ పరిధిలోని ఎయిమ్స్ ఇంజనీరింగ్ కళాశాల ప్రాంగణంలోని సమగ్ర శిక్షా కార్యాలయంలో బాధ్యతలు చేపట్టిన ఆయనను అధికారులు, సిబ్బంది కలిసి అభినందనలు తెలిపారు. ఇప్పటి వరకు ఈ బాధ్యతలను నిర్వహిస్తున్న డిఇఒ ఎం.కమల కుమారి నుంచి ఆయన ఈ బాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమగ్ర శిక్షలో అన్ని కార్యక్రమాలనూ విజయవంతం చేయడంతో పాటు పాఠశాలల విద్యాభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు.

మహారాజశ్రీ ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కోర్టు : కాకినాడ

O.S. No. 843/2021

Between :

మాదిరెడ్డి శివరామకృష్ణ ...వాది

మరియు

చింతలపూడి వీరవెంకట సత్యనారాయణ, S/o. త్రిమూర్తులు, వయస్సు 28 సం॥లు, వ్యాపారం, డో.నెం. 2-46-23, కాకతీయ నగర్, సౌజన్య డెంటల్ హాస్పిటల్ దగ్గర, శ్రీ ప్రకాష్ కిడ్స్ సినర్జి స్కూల్ ఎదురుగా, కాకినాడ. ...ప్రతివాది

పై నెంబరు దావాలో ప్రతివాదికి ఎన్నిసార్లు కోర్టు ద్వారా నోటీసులు పంపిననూ అందుకొనక కాలయాపన చేయుచున్నారు. కావున శ్రీ కోర్టువారి ఉత్తర్వులను అనుసరించి **ది. 23-03-2024వ** తేదీన **ఉదయం గం. 10-30 ని॥ల** లగాయతు కోర్టు యెదుట హాజరై తమ ఆక్షేపణలను తెలుపుకొనని యెడల తమ పరోక్షముగా కోర్టువారు తీర్మానించుదురని ఇందుమూలముగా తెలియజేయడమైనది.

(శ్రీ కోర్టువారి ఉత్తర్వులు ప్రకారం)

కాకినాడ ది.29-01-2024

కట్టా వేణు, అడ్వకేట్ దంటువారి వీధి, కాకినాడ. సెల్: 98495 48272

IN THE COURT OF THE HON'BLE DISTRICT & SESSIONS JUDGE:EAST GODAVARI DISTRICT: AT :RAJAMAHENDRAVARAM

Cr. M.P .No. 269 of 2023

Between:

Pedapati. Rajkumar and others. **...petitioner/respondent**

And

Pedapati. S. Sunitha **...Respondents/petitoner**

NOTICE

To

Pedapati. Meri Sunitha W/o. P. Rajkumar Aged about38 years Occ: House wife, R/o.Pallapu Street,Korukonda village and mandal, East Godavari District A.P .

Take notice that the petitoner have filed the above suit for Appeal Suit For stay D.V.C. Maintanace. The Hon'ble Court was pleased to order notice against Respondent and the said suit is posted to 07-02-2024 for your appearance, hence you are hereby directed to be present on 07-02-2024 at 10.30 a.m. by person or through an Advocate, failing which the matter will be decided on merits.

// BY ORDER OF THIS COURT //

B. RAMACHANDRAIAH
Advocate
20-96/2/3, Goutha Nagar
Malkajgiri, Hyderabad -47
Mobile No.9391159002

ప్రకటన

మహారాజశ్రీ గౌరవనీయులైన సీనియర్ సివిలు జడ్జి, పెద్దాపురం వారి కోర్టులో

I.P. 2/2024

Between:

Gollapalli Veera Venkata Satyanarayana ***...Petitioner***

AND

Divili Venkata Ramana and Others ***...Respondents***

1. Divili Venkata Ramana, S/o. late Varahalarao, aged 62 years, Gold Work Business, Door No. 4-2-141A, Near Mamatha Hospital, Behing Saibaba Temple, Pithapuram, Pithapuram Mandal, Pithapuram J.C.J., Kakinada District.

2. Pentapalli Krishna Rao, S/o. Narayana Murthy, aged 40 years, Business, Door No. 1-197, E.B.C. Colony, Aparna Electrical Shop, Gollaprolu Village, Gollaprolu Mandal, Pithapuram J.C.J., Kakinada District.

3. M/s. Sri Ram City Finance Limited, Kakinada Branch, rep. its Managing Partner, Door No. 20-1-10/8, 2nd Floor, Subhash Street, Super Market, Main Road, Kakinada, Kakinada Mandal, Kakinada J.C.J., Kakinada District.

4. Anasuri Bhaskara Rao, S/o. Now known, aged years, Business, Church Center, Near Ramalayam, Vallurivari Veedhi, Gollaprolu Road, Pithapuram, Pithapuram Mandal, Pithapuram J.C., Kakinada District.

5. Official Receiver, East Godavari District, Rajahmundry, Rajahmundry Mandal, Rajahmundry J.C.J.,

ఇందుమూలముగా యావన్మంది ప్రజానికానికి కోర్టు వారి అనుమతిన తెలియచేయునది ఏమనగా, పై నంబరు వ్యాజ్యమును పిటీషనరు అయిన శ్రీ గొల్లపల్లి వీర వెంకట సత్యన్నారాయణ గారు పైన పేర్కొన్న రెస్పాండెంట్లుపై దాఖలు చేసి పిటీషనరును ఇన్‌సాల్వెంట్‌గా డిక్లేర్ చేయమని కోర్టు వారిని కోరియున్నారు. సదరు వ్యాజ్యములో ఒక సాధారణ పత్రికా ప్రకటన జారీ చేయవలసిందిగా పిటీషనరును ఆదేశించియున్నారు. కావున కోర్టు వారి అనుమతిని తెలియచేయునది ఏమనగా సదరు కేసు ది. 14-02-2024వ తేదీన గౌరవనీయ సీనియర్ సివిలు జడ్జి వారి కోర్టు, పెద్దాపురంలో వాయిదాకు ఉన్నది. కావున సదరు వ్యాజ్యము విషయములో జనరల్ పబ్లిక్‌నకు ఎట్టి ఆక్షేపణలున్ననూ వాయిదా రోజున **ది. 14-02-2024వ తేదీన ఉదయం 10.30 గం॥లకు** కోర్టు వారి సమక్షమున హాజరు అయి తెలుపవలసిందిగా యావన్మందికీ ఈ ప్రకటన ద్వారా తెలియజేయడమైనది.

బుగత వెంకట శివన్నారాయణ

పెద్దాపురం అడ్వకేట్, ప్రత్తిపాడు, డో.నెం. 9-4
తేది:24-1-24 సెల్: 9849064436